
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 116
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 12-11-2023




## జయభేరి అక్షర తూటా



విశ్వరూపం మాదిగ సభ సక్సెస్ అయింది..
మంద కృష్ణ మాదిగ వెరీ గుడ్....
కానీ పాతపాటే పాడారు ప్రధాని మోడీ..

కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న బాబాసాహెబ్
అంబేద్కర్ ఇవ్వలేదంటూ... తొమ్మిదిన్నర ఏళ్లల్లో మరి ఈ
ప్రధానమంత్రి ఏం చేశారో చెప్పడం లేదు.!?

కాశీ విశ్వనాధుని దయతో ప్రధానమంత్రి అయ్యారట..!
రామ రామ ఓట్లతో కాలేదా!?

పదేళ్లుగా బీఆర్ఎస్ దళితులను మోసం చేసిందట!
మరి బిజెపి కేంద్రంలో ఏం చేసిందో..!?

ప్రధానమంత్రి రాజకీయంగామాటిమాటికి
నా కుటుంబ సభ్యులారా...
నా కుటుంబ సభ్యులారా...
మరొక్కసారి దళితులను మోసం చేస్తారో
ఏమో ఎవరికి తెలుసు...

అన్ని రాజకీయ పార్టీలేనాయే!
మహిళా బిల్లు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ దొందు దొందేన..!?


...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



# బండారికి బ్రహ్మరథం

3 లో



# ‘టైగర్ 3’లో యంగ్ టైగర్.?

7 లో



# కాంగ్రెస్.. బీఆర్ఎస్ దళిత ద్రోహులు

## మాదిగలకు అండగా ఉంటా.. - ప్రధాని మోడీ

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11 :

ఆదివాసీ మహిళను బీజేపీ పార్టీ రాష్ట్రపతిని చేస్తే.. కాంగ్రెస్ అందుకు వ్యతిరేకించిందని ప్రధాని మోదీ అన్నారు. దళితుడు కోవింద్ను బీజేపీ రాష్ట్రపతిని చేసింది. కానీ ఆయన్ని ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని మోడీ అన్నారు.దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదని.రుణమాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ రైతులను మోసం చేశారని ఆరోపించారు.తెలంగాణ అస్తిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయిందని..అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ అన్ని విస్మరించిందన్నారు. కొత్త రాజ్యాంగంతో కేసీఆర్.. అంబేద్కర్ను అవమానించారని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు.. ఆ రెండు పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని పిలుపు ఇచ్చారు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మోదీ.. సభకు హాజరైన వారందరినీ కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద సభను ఏర్పాటు చేసిందుకు, సభకు తనను ఆహ్వానించినందుకు మంద కృష్ణ మాదిగకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ తెలిపారు... మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్ఆర్పీఎస్ నిర్వహించిన మాదిగ విశ్వరూప మహా సభలో పాల్గొన్న ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో జరిగిన

మిగతా 3 లో



# ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్

జయభేరి, అదిలాబాద్, నవంబర్ 11 :

ఇటు బెల్లంపల్లిలో, అటు చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలని, వారి దుర్మార్గాలకు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయ భేరి యాత్రలో భాగంగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, 2004లోనే ఉచిత విద్యుత్ అందించింది తమ పార్టీ అన్నారు. ధరణి లేకపోతే రైతుల భూములు పోతాయని సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ధరణి వెబ్ సైట్ రాకముందు రైతు బంధు నగదు రైతుల ఖాతాల్లో ఎలా పడ్డాయో చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 30,500 కోట్లతో

మిగతా 2 లో

## 25 న ముఖ్యమంత్రి బహిరంగ సభ
## 17 నుండి కేటీఆర్ రోడ్ షో



జయభేరి, హైదరాబాద్ :

ఈ నెల 25 వ తేదీన నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ముఖ్య అతిధిగా హాజరవుతారని మంత్రి. అదేవిధంగా ఈ నెల 17 వ తేదీ నుండి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు అన్ని నియోజకవర్గాలలో రోడ్ షో నిర్వహిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రి గా ఉండటం వలన గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

మిగతా 2 లో



# సోమవారం చంద్రమోహన్ అంత్యక్రియలు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11 :

సీనియర్ కథానాయకుడు, నటుడు చంద్ర మోహన్ శనివారం ఉదయం 9.45 గంటలకు తుది శ్వాస విడిచారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో ఆయన కన్నుమూశారు. చంద్ర మోహన్ మరణంతో చిత్రసీమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయనను కడసారి చూసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు, అభిమానులు, ప్రేక్షకులు వెళుతున్నారు. చంద్ర మోహన్ భార్య పేరు జలంధర. ఆమె రచయిత్రి కూడా! డాక్టర్ గాలి బాల సుందర రావు ఏకైక కుమార్తె. ఇక, చంద్ర మోహన్ తల్లిదండ్రుల విషయానికి వస్తే... శాంభవి, మల్లంపల్లి వీరభద్ర శాస్త్రి. వాళ్ళది కృష్ణా జిల్లాలోని పమిడి ముక్కల గ్రామం. మే 23, 1942లో ఆ దంపతులకు మల్లంపల్లి చంద్ర శేఖర రావు జన్మించారు. పెద్ద కుమార్తె

మిగతా 2 లో

# వందేభారత్ జనరల్ ట్రైన్స్



జయభేరి, ముంబై, నవంబర్ 11 :

భారత రైల్వేలో సంస్కరణలపై కేంద్రం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. ఇప్పటికే వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వాటిలోనూ మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగానే వందే సాధారణ్ ఎక్స్ప్రెస్లను తయారు చేసింది. వందేభారత్ రైళ్లలాగే ఉన్నా వీటిలో ఏసీ ఉండదు. సింపుల్గా చెప్పాలంటే ఇవి నాన్ ఏసీ వందేభారత్ ఎక్స్ప్రెస్లు. వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే ముందు ట్రయల్ రన్ నిర్వహించింది ఇండియన్ రైల్వే. అహ్మదాబాద్ నుంచి ముంబయి మధ్యలో ఈ ట్రయల్ రన్ జరిగింది. ఈ సమయంలో ట్రైన్ గంటకు 130 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయింది. ఈ ట్రయల్ రన్కి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబయి, అహ్మదాబాద్ లేన్లోనే తొలి వందే సాధారణ్ ఎక్స్ప్రెస్ అందుబాటులోకి రానుంది. టికెట్ ధరలు కూడా తక్కువే

మిగతా 2 లో




# వచ్చేస్తోంది.. ఎగిరే కారు

జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11 :

ఇది ఎగిరే కారు. ఎయిర్ ట్యాక్సీ వంటి ప్రయోగాలు ఇప్పటికే విదేశాల్లో విజయవంతంగా జరిగాయి. కానీ, ఆ ప్రయాణాన్ని అనుభవించాలంటే భారతీయులు విదేశాలకు వెళ్లాల్సిందేనా..? అనుకుంటున్నారు కదా..? కానీ, ఇప్పుడు మన భారతదేశంలోనే ఇది సాధ్యమవుతుంది. అవును ఇది కూడా నిజమే..! రవాణా భవిష్యత్తు మనం ఊహించిన దానికంటే వేగంగా చేరుకుంటుంది. అది ఆకాశానికి ఎత్తేస్తోంది. ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్, ల్యాండింగ్ (eVTOL) విమానాలను సాధారణంగా ఆల్ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీలుగా సూచిస్తారు. ఇది భారతదేశంలో పట్టణ రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చడానికి

మిగతా 2 లో

# ఆ 3 బిల్లులే ప్రధానం



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 11 :

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 4 నుంచి 22వ తేదీ వరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. 19 రోజుల్లో 15 సార్లు సమావేశాలు జరుగుతాయని షెడ్యూల్ విడుదల చేశారు. ఈ మేరకు అధికారికంగా ట్వీట్ చేశారు. "2023 పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 4 నుంచి 22వ తేదీ వరకూ నిర్వహించాలని నిర్ణయించుకున్నాం. 19 రోజుల్లో 15 సిట్టింగ్స్ జరుగుతాయి. ఈ అమృత కాల్లో భాగంగా జరుగుతున్న సమావేశాలు ఫలవంతంగా సాగుతాయని ఆశిస్తున్నాను. కీలకమైన అంశాలపై చర్చ జరగాలని కోరుకుంటున్నాను"ప్రస్తుతానికి 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. అన్ని పార్టీలూ గ్రౌండ్లో చాలా యాక్టివ్గా కనిపిస్తున్నాయి. డిసెంబర్ 3వ తేదీన అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమవనున్నాయి. ఈ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ తో పాటు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్ బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవలే స్టాండింగ్ కమిటీ వీటిపై ఓ రిపోర్ట్ తయారు చేసింది. సాధారణంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఏటా నవంబర్ మూడో వారంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ 25 లోగా ముగిసిపోతాయి. కానీ ఈ సారి ఈ సంప్రదాయాన్ని మార్చేసింది కేంద్రం. వచ్చే ఏడాది లోక్సభ ఎన్నికల జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ని ప్రవేశపెట్టాలని చూస్తోంది. ఈ మూడు బిల్లులతో పాటు మరో కీలకమైన బిల్నీ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్స్ నియామకాలకు సంబంధించిన బిల్ తీసుకొస్తారని సమాచారం.

ప్రభాత జయభేరి jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్

నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు కు 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అంటూ మండిపడ్డారు...రేవంత్ రెడ్డి ఇంకా ఏమన్నారంటే.. బెల్లంపల్లి సభకు హాజరైన ఈ జన ప్రవాహాన్ని చూస్తోంటే గోదావరి నది ఈ మైదానంలో ప్రవహించినట్లుంది అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే పేరు కాకా వెంకటస్వామి. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులన్నారు. గడ్డం వినోద్, వివేక్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను రేవంత్ కోరారు. ఆదిలాబాద్ ఆత్మగౌరవం పెరగాలంటే ఈ ఇద్దర్నీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు.సీఎం కేసీఆర్ ఇసుక మీద ప్రాజెక్టులు కట్టిన ఘనుడు అంటూ తెలంగాణ సీఎంపై రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు. ఇప్పుడు చూస్తే మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని.. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'దుర్గం దుర్మార్గాల గురించి తెలంగాణతో పాటు దేశమంతా తెలుసునని, అలాంటి వ్యక్తిని గెలిపించాలని సీఎం కేసీఆర్ చెబుతుండు. అసలు చెన్నూరు ఎమ్మెల్యేకు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయి? సింగరేణి ఉద్యోగాలు, భూముల్ని బీఆర్ఎస్ నేతలు అమ్ముకోలేదా? అలాంటి వారినా కేసీఆర్ గెలిపించాలనేది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తాం' అని రేవంత్ అన్నారు.కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ కు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతాం. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తుండు. అయితే ధరణి రాకముందు 2018లో కేసీఆర్ రైతు బంధు ఎలా ఇచ్చారు?. ధరణి కంటే మెరుగైన టెక్నాలజీని కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచినట్లే... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. కాంగ్రెస్ గెలువుతోనే ఆదిలాబాద్, రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని' టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వందేభారత్ జనరల్ ట్రైన్స్

ఉండేలా చూసుకుంది రైల్వే. తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా ప్రయాణించేలా అన్ని ఏర్పాట్లు చేసింది. వందేభారత్ ఎక్స్ప్రెస్తో పోల్చుకుంటే వందే సాధారణ్ రైళ్ల టికెట్ ధరలు తక్కువ. ఇందులోనూ స్లీపర్ కోచ్లు ఉంటాయి. వీటితో పాటు సీటింగ్ సౌకర్యాల్లోనూ మార్పులు చేర్పులు చేశారు. కాస్త విశాలంగా ఉండేలా డిజైన్ చేశారు. ఈ వందే సాధారణ్ ట్రైన్స్కి 22 కోచ్లుంటాయి. వీటిలోనే లగేజ్ వ్యాన్స్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్లు, నాన్ ఏసీ స్లీపర్ కార్స్ ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సౌకర్యంగా ప్రయాణించేందుకు అనువుగా ఉండనుంది. 1,800 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించేలా సీట్లు ఏర్పాటు చేశారు. వందేభారత్తో పోల్చుకుంటే వందే సాధారణ్ ట్రైన్స్కి రెండు వైపులా ఇంజిన్స్ ఉంటాయి. అవకాశాన్ని బట్టి వీటిని వినియోగించుకోనున్నారు. ఈ రైళ్ల గరిష్ఠ వేగం 130 KMPH. 500 కిలోమీటర్ల కన్నా ఎక్కువ దూరం ప్రయాణించే ఈ రైళ్లకి ఈ వేగం ఉండాలన్నది రైల్వే లెక్క. వీటితో పాటు సీసీ కెమెరాలు, సెన్సార్లూ ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం వీటిని అమర్చారు. ముంబయి అహ్మదాబాద్ రూట్తో పాటు ముంబయిన్యూఢిల్లీ, పట్నాన్యూఢిల్లీ, హౌరాన్యూఢిల్లీ, హైదరాబాద్న్యూ ఢిల్లీ, ఎర్నాకులంగువహటి రూట్లలోనూ వందే సాధారణ్ ఎక్స్ప్రెస్ రైళ్లను నడిపే యోచనలో ఉంది భారత రైల్వే.

## వచ్చేస్తోంది.. ఎగిరే కారు

సిద్ధంగా ఉంది. వేగవంతమైన, పర్యావరణ అనుకూలమైన, రద్దీ లేని ప్రయాణ విధానాన్ని అందిస్తోంది.ఇంటర్గ్లోబ్ ఎంటర్ప్రైజెస్, భారతదేశపు ప్రధాన విమానయాన సంస్థ ఇండిగో మద్దతుతో 2026 నాటికి భారతదేశంలో ఆల్ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ సర్వీస్ను పరిచయం చేయడానికి USఆధారిత ఆర్చర్ ఏవియేషన్తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సహకారం రవాణా, కాలుష్యంతో భారతదేశం సవాళ్లను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. ప్రధాన నగరాల్లో రద్దీగా ఉండే భూ ప్రయాణాన్ని అధిగమించనుంది.. వారి చౌరవ పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహిస్తూ భూ రవాణాకు విలువైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.'మిడ్నైట్' ఇ విమానాల్లో నలుగురు ప్రయాణీకులు, ఒక పైలట్ ఈజీగా ట్రావెల్ చేస్తారు. పట్టణ వాయు వేగాన్ని లక్ష్యంగా చేసుకుని 100 మైళ్ల పరిధిని కలిగి ఉంటాయి. ఈ సేవ ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో 200 విమానాలతో కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఉదాహరణకు, మీరు 60 నుండి 90 నిమిషాల పాటు కారులో ప్రయాణించే బదులు..ఎయిర్ టాక్సీలో కేవలం 7 నిమిషాల్లో మీరు మీ గమ్యాన్ని చేరుకుంటారు.ఇంటర్గ్లోబ్ ఎంటర్ప్రైజెస్ ఇఎయిర్క్రాఫ్ట్ వినియోగాన్ని ప్రయాణీకుల సేవలకు మాత్రమే కాకుండా కార్గో, లాజిస్టిక్స్, మెడికల్, ఎమర్జెన్సీ, చార్టర్ సేవలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. ఆర్చర్ ఏవియేషన్ గతంలో US వైమానిక దళం నుండి గణనీయమైన ఒప్పందాన్ని పొందింది. UAEలో ఎయిర్ టాక్సీ సేవలను పరిచయం చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది.ఇటీవలి సంవత్సరాలలో పర్యావరణ అనుకూలమైన ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలపై ఆసక్తి, పెట్టుబడి పెరుగుదలను మనం చూశాము. ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీల బహుముఖ ప్రజ్ఞ వాటిని అనేక రకాల పరిశ్రమలకు ఆకర్షణీయమైన ఎంపికగా చేస్తుంది. వారి ఆకర్షణయు కార్యాచరణను మరింత పెంచుతుంది.

## చంద్రమోహన్ అంత్యక్రియలు

పేరు మధుర మీనాక్షి. ఆవిడ సైకాలజిస్ట్. రెండో అమ్మాయి పేరు మాధవి. ఆవిడ చెన్నైలో సెటిల్ అయ్యారు. మధుర మీనాక్షి అమెరికాలో ఉంటున్నారు. ఆవిడ రావడం కోసం సమయం పడుతుంది. అందుకని, రెండు రోజులు ఆలస్యంగా అంత్యక్రియలు నిర్వహించాలని చంద్ర మోహన్ కుటుంబ సభ్యులు నిర్ణయించారు. చిత్రసీమ ప్రముఖులు, ప్రేక్షకుల సందర్శనార్థం పార్థీవ దేహాన్ని ఆదివారం లేదా సోమవారం ఉదయం ఫిల్మ్ ఛాంబర్ కు తీసుకు రావచ్చు. చంద్ర మోహన్ వయసు 82 ఏళ్ళు. అందులో 55 ఏళ్ళకు పైగా ఆయన సినిమాలు చేశారు. హీరోగా, నటుడిగా, క్యారెక్టర్ ఆరిస్టుగా సుమారు 950 సినిమాల్లో చంద్ర మోహన్ కనిపించారు. హీరోగా మొదటి సినిమా 'రంగుల రాట్నం'తో ఆయనకు పేరు వచ్చింది కానీ బ్రేక్ రాలేదు. అందుకని, ఆయన క్యారెక్టర్ వేషాల వైపు మొగ్గు చూపారు. ఆ తర్వాత 'సిరిసిరి మువ్వ' సినిమాతో హీరోగా ఆయనకు కె. విశ్వనాథ్ బ్రేక్ ఇచ్చారు. ఆ తర్వాత 'పదహారేళ్ళ వయసు' సినిమాతో చంద్ర మోహన్ వెనక్కి తిరిగి చూసుకోలేదు.

## 17 నుండి కేటీఆర్ రోడ్ షో

గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని వివరించారు. మినీ ఇండియా గా పిలుచుకొనే హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ఎంతో అభివృద్ధి చేసిందని వివరించారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పట్టం కడతారని, తిరిగి రాష్ట్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ సాదిస్తామని తెలిపారు. గ్రేటర్ లో అన్ని స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మేనిఫెస్టో లో చెప్పిన కార్యక్రమాలే కాకుండా చెప్పనివి కూడా చేసిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. సొంత ఇల్లు లేని పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. GHMC పరిధిలో ఇప్పటి వరకు లక్ష ఇండ్ల నిర్మాణం చేపట్టి 70 వేల ఇండ్లను అర్హులకు ఇచ్చామని, మరో ౩౦ వేల ఇండ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. SNDP కార్యక్రమం ద్వారా నాలాల ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేశామని వివరించారు. అదేవిధంగా రోడ్ల అభివృద్ధి, అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని మేనిఫెస్టో లో ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో బిసి డిక్లరేషన్, గ్యారెంటీ లు అంటూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన నాయకులు ప్రకటిస్తున్నారని, అవి అమలు కాకుంటే ప్రజలు ఎవరిని అడగాలని అన్నారు.




### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# మేడ్చల్లో గెలిచే పార్టీ లేవి!?

**మాయమాటల బీఆర్ స్ అభ్యర్థి.. భూకబ్జా ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి.. మేడ్చల్ నియోజకవర్గం లో రాజకీయ పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ.. అధికార ప్రభుత్వానికి అడుగడుగునా వ్యతిరేకతలు.. ఈసారి మంత్రి మల్లారెడ్డి డౌటే అంటున్న ప్రజలు.. అవినీతిలో అందరూ అందరే.. భూకబ్జాలో ఒకరికి మించిన మరొకరు..**

జయభేరి, హైదరాబాద్ :

మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డికి ఈసారి గెలుపు నల్లేరు మీద నడకలాగే కనిపిస్తోంది.. మంత్రి మల్లారెడ్డి మాట తీరు ఎంత రంజు గా ఉంటుందో ఆయన పని కూడా అంతే అవినీతిమయం కూడా ఉంటుంది.. పాలమ్మిన పూలమ్మిన కోట్లకు అధిపతి అయిన అని చెప్పే ఆయన మాటలు నేటి తరం వెక్కిరింతకు ప్రతీకగా నిలుస్తుంది..

**ఇక 2023 సార్వత్రిక ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం లో ఈసారి అధికార ప్రభుత్వం పై విముఖత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది... మంత్రి మల్లారెడ్డి భూకంక్షాల పరువం అవినీతిమయం పూర్తిగా మేడ్చల్ నియోజకవర్గం పూర్తిగా మురికి కూపంగా మారిపోయిందని ఆయన నియోజకవర్గ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు... ఇంకాస్త ముందుకెళ్లి శాపనార్థాలు కూడా పెడుతున్నారు.. మంత్రి మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకున్నట్టుందో ఏమో ఏ మీడియా సమావేశంలో మాట్లాడిన వకింత ముఖం కవళికలను లేనిపోని మేకపోతు దంబిర్యానీ ప్రదర్శిస్తూ ఆయన మాట్లాడే మాటలు ఓటమిని సంకేతంగా చూపిస్తున్నాయి.. మంత్రి మల్లారెడ్డి ఎలాగైనా ముచ్చటగా మూడవసారి గెలుపు పిలుపును అందుకోవాలని ఉర్రూతలూగుతున్న ఒకవైపు ఆయన అల్లుడు ఇంకోవైపు ఈయన గెలుపు తన మీదికే వచ్చి పడ్డాయని ఆవేదన లోలోపల కుమిలిపోతూ ఇంకోవైపు నియోజకవర్గంలో నిరసన లు కలిసి రోజురోజుకు ఆయన పతనం దిశగా రాజకీయ ప్రస్థానం పురుడు పూసుకుంటుంది... ఇక సోషల్ మీడియాలో మేడ్చల్ నియోజకవర్గం లో మంత్రి మల్లారెడ్డి భూకబ్జాలను అవినీతి పనులను ఒక్కొక్క ఎపిసోడ్గా ఆయా సోషల్ మీడియాలలో కథనాలు ప్రచురితమవుతున్న నాకు ఇవేం పట్టవు ఏం చేసుకుంటారో చేసుకోండి అన్న రీతిగా మంత్రి మల్లారెడ్డి తన ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నాడు. కాదు కూడదు అంటే తొడగొట్టి అరేయ్ సాలె అనే మాటలు కూడా మంత్రి మల్లారెడ్డి నోటినుండా మనం ఎన్నోసార్లు వినే ఉంటాం... మొత్తానికి మేడ్చల్ నియోజకవర్గం లో ఈసారి కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది అనే ఊహగానాలు ఆయా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి... మేడ్చల్ నియోజకవర్గం అంటే బాగా కాసులు దండుకునే ప్రాంతం ఇక్కడ భూమి మస్తుగా ఉన్నందున భూకబ్జా పరువాలు రాజకీయ నేతలకు కొత్త ఏం కాదు...**

కానీ మంత్రి మల్లారెడ్డి అంటే కాస్త స్పెషల్ గా ఉండాలి కదా అందుకనే వందల కోట్లలో భూకంక్షాలకు పాల్పడుతూ బాహాటంగానే దొర పెత్తనం చూపిస్తున్నాడు అని ప్రజలు ఆరోపిస్తున్నారు... ఏది ఏమైనా మంత్రి మల్లారెడ్డి కి ఓటుబంబ పట్టుకుంది ఈసారి ఓడిపోతే కచ్చితంగా రాజకీయ సన్యాసం ఇక తీసుకోవాల్సిందే అన్నంతగా ఆయన ముఖంలో ఓటమి భయం పట్టుకుంది... ఇంకోవైపు కాంగ్రెస్ టికెట్ పొందుకున్న అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ భారీగా అనుచరులతో ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాడు... ఈ నేపథ్యంలో ఒకరిపై ఒకరు బురద చల్లుకునే ప్రయత్నం చేస్తున్న ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపెట్టడం గమనార్హం... మల్లారెడ్డికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు... గడపగడపకు కాంగ్రెస్ పేరుతో ప్రచార కార్యక్రమం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గంలో ఈసారి మంత్రి మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది..

**ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర జంగయ్య అలియాస్ వజ్రేష్ యాదవ్ తన పేరు మార్చుకొని పాత జీవితాన్ని పక్కనపెట్టి రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ను పొందుకొని తన రాజకీయ భవితవ్యాన్ని తేల్చుకుపోతున్నాడు... పాత జీవితం తాను పక్కన పెట్టుకున్న నియోజకవర్గంలో ప్రజలు ఆ గాయాల నుండి ఇంకా తేరుకున్నారా అంటే లేదు కాదు అనే సమాధానాలు స్పష్టంగా వినవడుతున్నాయి... ప్రజాస్వామ్యంలో ఆయా రాజకీయ పార్టీ నాయకులు భూకబ్జాలు అవినీతి రియల్ ఎస్టేట్ దందాలు చేయడం సర్వసాధారణం అయిపోయింది... ఎందుకంటే రాజకీయంలో రాణించాలి అంటే కాస్త డబ్బు అవసరం పడుతుంది అంత డబ్బును కష్టపడి సంపాదించడం కష్టమవుతుంది అందుకనే రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా కోట్లకు గడించిన వాళ్లే రాజకీయంలోకి వస్తున్నారని నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఎమ్మెల్యే అభ్యర్థుల పై ఆరోపణలు గుప్పిస్తున్నారు...**

అయితే రెండుసార్ల మంత్రి మల్లారెడ్డికి అవకాశం ఇచ్చిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నట్టుగా కనిపిస్తోంది... ఎందుకంటే ఇంకోవైపు బిజెపి అభ్యర్థి తన ప్రచారం తాను సైలెంట్ గా చేసుకుపోతున్న ఇంతవరకు బిజెపి మ్యానిఫెస్టో రాకపోవడం ప్రజలకు ఎలాంటి హామీ ఇవ్వాలో అర్థం కాకపోవడం ప్రశ్నర్థకంగా మారిపోతుంది.. దీంతో దేశభక్తి వందేమాతరం జైశ్రీరామ్ అనే నినాదాలతోనే బిజెపి రాష్ట్ర మొత్తం సరిపెట్టుకుంటుంది.. వాస్తవానికి తామేం చేయాలో ప్రజలకు చెప్పే ప్రయత్నం చేయాలి ప్రచారంలో కానీ అధికార పార్టీపై ఆరోపణలు సంధిస్తూ కాలం గడుపుకుంటుంది... ఇక ఎస్సీల కుల గణన ఏబిసిడి వర్గం ఇంకోవైపు ప్రధానమంత్రి వాటిని మూసుకుస్తూ రాజకీయంగా ఎస్సీ ఓటర్లను బిజెపి వైపు రాబట్టుకునే ప్రయత్నం చేసే దిశగా రాజకీయ పాములు చదువుతున్న తరుణంలో మేడ్చల్ నియోజకవర్గంలో సామాజిక వర్గానికి చెందిన ఓట్ల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది కాబట్టి బిజెపి గెలవడానికి కాస్త అవకాశాలు దూరంగా కనిపిస్తున్నాయి... ఒకవైపు మంత్రి మల్లారెడ్డి ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ రెండు చాలదన్నట్టు బిజెపి పార్టీ అధికారం కోసం ప్రయత్నాలు ముమ్మరంగానే చేస్తుంది... రాజకీయ పార్టీల నామినేషన్ పర్వ ముగిసిన తర్వాత రాజకీయ జోరు బజారు కెక్కి గల్లీల నుంచి ప్రసంగాల వరకు పూర్తిగా ఖరీదు అయిపోతుంది...

**ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుల పూర్తి చిట్ట అదేబిట్ పూర్తిగా ప్రజల్లోకి ఉండాలని చట్టం ఉన్న ప్రజలు రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల చిట్టాను చదివే ఓపిక ఆ ఇంట్రెస్ట్ ను కోల్పోతున్నారు.. కచ్చితంగా ఓటు వేసే ప్రతి వ్యక్తి చదువుకున్న ప్రతి వ్యక్తి మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్న అభ్యర్థిని కచ్చితంగా చదివి తీరాల్సిందే ఎన్ని కేసులున్నాయి ఎన్ని భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి ఎన్ని అవినీతి ఆరోపణలు ఉన్నాయి అనే విషయాన్ని పూర్తిగా తెలుసుకొని ఇతను మనకోసం పనిచేస్తాడా లేదా అనే విషయాన్ని ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి...**

ఇది మరిచి అధికార పార్టీ ఇచ్చిన తీసుకోవడం ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన తీసుకోవడం ఏ పార్టీ డబ్బులు ఇచ్చిన తీసుకోవడం ఎవరికో ఒకరు ఓటు వేయడం అనేది ఆనవాయితీగా వస్తుంది ఇలాంటి ఆలోచనలను ఇకనైనా పక్కన పెట్టేయాలి... ఎందుకంటే ఓటు అనేది మన కన్న కూతురితో సమానం డబ్బులకు ఆశపడి కన్న కూతురిని చెడు పనులు చేసేవానికి ఇవ్వం కదా అలానే ఓటు హక్కును కూడా చెడు బుద్ధి ఉన్నవాడికి ఓటు వేస్తే కచ్చితంగా మనకు గోతులు తీస్తాడని నగ్న నిజాన్ని తెలుసుకోవాలి ఈ సమాజం....



...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

# కాంగ్రెస్ పార్టీదే రాబోయేది అధికారం

### మల్కాజిగిరిలో భారీ విజయం కాంగ్రెస్ పార్టీదే.. గండికోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనం

జయభేరి, మల్కాజిగిరి, నవంబర్11:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం నేరేడుమెట్ డివిజన్ పరిధిలోని జె జె నగర్ మహాబోధి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వడ్డెర సంఘ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరలు చాలా కష్టపరులు అని ఎంతో కష్టపడి రాళ్లను కొట్టి తమ జీవనోపాధి కొనసాగిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడానికి ఆసక్తి కనబరిచిన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రిని అవుతా... సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తాను కూడా మల్కాజ్గిరి ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలుపొంది రాష్ట్రంలో మంత్రి పదవిని పొందుతానని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరికీ అండగా ఉంటానని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బారాస పార్టీ అబద్ధాల పార్టీ అని ప్రజలకు దొంగ మాటలు చెప్పి పదవిలోకి రావడానికి మన ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి బి.ఆర్.ఎస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు.

వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వడ్డెర సంఘ కులస్తులు ఎంతో కష్టపడి తన కుటుంబ సభ్యులను పోషిస్తారని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డెర కులస్తుల అభివృద్ధి కొరకు తమదైన శైలిలో కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతే కాకుండా వడ్డెర సంఘ భవన నిర్మాణం కోసం కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సంఘానికి సొంత భావన నిర్మాణ కళ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులతో పాటు మహిళలు యువత, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# బండారికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

✍ జయభేరి, ఉప్పల్ :

చిలుకానగర్ డివిజన్, బిరప్పగడ్డ నుండి ప్రారంభమయిన ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెలే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం, అన్నపూర్ణ కాలనీ, శ్రీనగర్ కాలనీ, మజీద్ కాలనీ, మండే మార్కెట్, మీదుగా కొనసాగుతున్నక్రమంలో, జైకేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాలతో, పూలు జల్లుతూ, శాలువాలతో సత్కరిస్తూ, బొట్టు పేట్టి, హారతులు పడుతూ డివిజన్ ప్రజలు బండారి లక్ష్మారెడ్డి కి బ్రహ్మరథం పట్టారు. ఈ నేపథ్యంలో బండారి లక్ష్మారెడ్డి మహిలా సోదరీమనుల ఆశీర్వాదంతో, బిఅర్ఎస్ సైనికులతో కలిసి రెట్టింపు ఉత్సహంతో ముందుకు సాగుతూ, ఒక్కప్పటి తెలంగాణ పరిస్థితిని, కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటి తెలంగాణలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, మేనిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ భారీ ఎత్తున ప్రచారం చేశారు.







▶▶ మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్.. బీఆర్ఎస్ దళిత ద్రోహులు

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మోదీ.. సభకు హాజరైన వారందరినీ కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద సభను ఏర్పాటు చేసిందుకు, సభకు తనను ఆహ్వానించినందుకు మంద కృష్ణ మాదిగకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చాక అనేక పార్టీలు అధికారంలోకి వచ్చాయని కేవలం తమ ప్రభుత్వం మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని మోదీ చెప్పుకొచ్చారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి తన సంపూర్ణ మద్ధతు ఉంటుందని తెలిపిన మోదీ.. ఇకపై మీరు ఏది అడగాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. మోదీ ఇంకా మాట్లాడుతూ.. 'పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసేందుకు నేను వచ్చాను. పార్టీలు చేసిన తప్పులకు నేను క్షమాపణ చెబుతున్నాను. పేదరిక నిర్మూలన మా తొలి ప్రాధాన్యత. సామాజిక న్యాయం దిశగా మేము అడుగులు వేస్తున్నాము. అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం మోసం చేసింది. తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పోరాటం చేశాయి. దళితుడిని మొదటి ముఖ్యమంత్రి చేస్తాన్న కేసీఆర్, ప్రభుత్వం ఏర్పడగానే తానే ముఖ్యమంత్రి అయ్యి దళితుల ఆశాలపై నీళ్లు జల్లాడు. మూడు ఎకరాల భూమి ఇవ్వలేదు, దళిత బంధుతో కూడా లాభం జరగలేదు' అని చెప్పుకొచ్చారు.ప్రధాని ఇంకా మాట్లాడుతూ.. 'తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్ని అవమానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు, ఆ రెండు పార్టీలతో జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణలో ఇరిగేషన్ స్కీమ్లు, ఇరిగేషన్ స్కామ్లు మారాయి. ఆదివాసీ మహిళను మేం రాష్ట్రపతిగా ప్రాతిపాదించాం, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమెను అవమానించింది. బీఆర్ఎస్ రైతు రుణమాఫీ చేస్తామంది, ఎంత మాఫీ చేశారో చెప్పగలరా.?'అని మోదీ ప్రశ్నించారు.'కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతికి ఆనవాళ్లు. బీఆర్ఎస్, ఆమ్ఆద్మీ పార్టీతో కలిసి వేల కోట్ల మద్యం అవినీతికి తెర తీశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ల మధ్య లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయి. కానీ ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నాయి. ఇలాంటి అవకాశవాద రాజకీయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి' అని మోదీ పిలుపునిచ్చారు.

మమ్మల్ని మనుషులుగా చూడలేదు

### కన్నీరు పెట్టుకున్న మందా కృష్ణ

మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదని, తాము ఎదురైతే దూరం దూరం వెళ్లేవారంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమను పశువుల కంటే హీనంగా సమాజం తమను చూసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన మాదిగల తరఫున మాదిగల విశ్వరూప సభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాము ఊహించని కల అన్నారు. సమాజంలో తమను హీనంగా చూసిన రోజు నుంచి, మనల్ని గుర్తించి, మన సమస్యల్ని తెలుసుకునేందుకు దేశానికి పెద్దన్న అయిన ప్రధాని మోదీ వచ్చారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ.. 'తమ సామాజిక వర్గానికి ధైర్యం చెప్పిన నేత ప్రధాని మోదీ. దశాబ్దాలుగా మమ్మల్ని హీనంగా చూశారు. మాదిగలకు పెద్దన్నగా మోదీ మాకోసం వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లా మాటలు చెప్పే పార్టీ బీజేపీ కాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల సామాజిక న్యాయం కేవలం ఉపన్యాసాలకు పరిమితమైంది. బీసీని సీఎం చేస్తానని చెప్పిన దమ్మున్న నేత మోదీ. అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి సామాజిక న్యాయం చేస్తున్న వ్యక్తి ప్రధాని మోదీ. పేద కుటుంబం నుంచి వచ్చిన బీసీ వ్యక్తి దేశానికి ప్రధాని అయ్యారు. ప్రపంచ దేశాలలో ప్రభావం చూపుతున్న నేతగా ఎదిగారు. తెలంగాణ గడ్డమీద సైతం బీసీ బిడ్డను సీఎం చేస్తానని మీరు చేసిన ప్రకటన మాకు ఎంతో ధైర్యాన్నిచ్చారు. సామాజిక న్యాయం అనే అజెండా లేకపోతే ప్రధాని మోదీ మా మీటింగ్ కు వచ్చే వారు కాదు. బీసీల కంటే అట్టడుగున ఉన్న దళితుల్ని రాష్ట్రపతిని చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక గిరిజనుల్ని సైతం రాష్ట్రపతి చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటివి జరగలేదు. కేసీఆర్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన వారిలో నేను ఒకడిని. కానీ కేసీఆర్ ప్రభుత్వంలో 18 మంది మంత్రులుంటే ఒక్క మాదిగ మంత్రి లేరు. 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. వెలమ సామాజికవర్గం ఒక్కశాతం కూడా లేకున్నా కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, హరీష్ రావు ఇలా ఎంతో మంది మంత్రులయ్యారు. రెడ్లలో ఏడుగురు మంత్రులయ్యారు. కానీ మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు' అని పలు కీలకాంశాలు ప్రస్తావించారు మంద కృష్ణ మాదిగ.1994లో ఉద్యమం మొదలుపెట్టాం. 30 ఏళ్లు కావొస్తుంది. ఎస్సీల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని అన్ని కమీషన్లు చెప్పాయి. మాకు న్యాయం జరగాలని ప్రముఖులు, సంఘాలు చెప్పినా వర్గీకరణ జరగలేదు. దాంతో విద్య, ఉద్యోగాలలో మాదిగలు అభివృద్ధి చెందలేదన్నారు.


# బిఆర్ఎస్ కు గుడ్ బై కాంగ్రెస్ కు జై కొట్టినశేరి సవితారెడ్డి

✍ జయభేరి, మేడిపల్లి, నవంబర్11:

మలిదశ తెలంగాణ ఉద్యమకారిణి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి మాజీ మహిళా అధ్యక్షురాలు సీనియర్ బిఆర్ఎస్ నాయకురాలు.. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆహ్వానం మేరకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో శేరి సవితా రెడ్డి అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి బృందానికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన మలిపెద్ది సుధీర్ రెడ్డి. చేరికల అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోవు రోజులలో శేరి సవితారెడ్డి కి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి ముందస్తుగా శుభా



కాంక్షలు తెలియజెస్తున్నాను. గత 18 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధనలో నా వంతు పాత్ర పోషించానని అన్నారు. ఉద్యమకారులకు అవకాశాలుకల్పించకుండా, ఉద్యమ ద్రోహులకు పెద్ద పీట వేయడంతో విసిగి వేసారి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మంత్రిమల్లారెడ్డి కార్పొరేషన్ ఎన్నికలలో టికెట్లు అమ్ముకొని ఉద్యమకారులకు మోసం చేశాడని, దనదాహం తీరక పేద ప్రజల భూముల కబ్జాకు పాల్పడుతున్న మల్లారెడ్డిని ఓడించాలని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని అన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ లోకల్ అభ్యర్థి అని, మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధం లేని నాన్ లోకల్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అని, కూతవేటు దూరంలో పిలిస్తే పలికే వ్యక్తి వజ్రేశ్ యాదవ్ కు ఓటు వేయాలని, పీర్జాదిగూడ, బోడుప్పల్ ప్రజలకు అవసరం అనుకుంటే వారి ఇల్లు నడిచి వెళ్లేంత దూరంలో ఉందని, కాగ్రెస్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ గెలుపులో బాగస్వామి అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, శేరి కరుణాకర్ రెడ్డి, కొండకింది సురేందర్ రెడ్డి, జగదీష్, మహిళలు రాణి, లతారెడ్డి, భవాని, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బండారి లక్ష్మారెడ్డి కారు టాప్ స్పీడ్

✍ జయభేరి, ఉప్పల్ :

ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో, ప్రచారంలో వేగం పెంచిన బండారి లక్ష్మారెడ్డి, కంటికి నిద్ర లేకుండా, గత నెల రోజులుగా ప్రచారానికి ఎక్కువ సమయం కేటాయిస్తూ, పది డివిజన్ లను రెండో దఫా చుట్టేస్తూ, ఓటర్లందరి మద్దతు కూడగట్టుకుంటు, ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండ ఎగరేసే దిశగా భారీ ప్రచారాలతో, ఆత్మీయ సమ్మేళనాలతో, భారీ చేరికలతో, వరుస ఏకగ్రీవ తీర్మానాలతో, ప్రత్యర్థుల అంచనాలకు ఏమాత్రం అందకుండ, ఉప్పల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ కారు టాప్ స్పీడ్ లో దూసుకెళ్తుంది. ఈ నేథ్యంలోనే రామంతపూర్ డివిజన్ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో, భారీ సంఖ్యలో



పాల్గొన్న బిఅర్ఎస్ సైన్యంతో, కేసీఆర్, బిఎల్అర్ జెండాలతో రామంతాపూర్ డివిజన్ వీధులన్నీ గులాబీ వనంలా మారాయి. కేసీఅర్ మేనిఫెస్టో ప్లకార్డులతో, శాలువా సత్కారాలతో, మహిళల మంగళ హారతులతో ముందుకుసాగుతూ, కేసీఆర్ చేసిన అభివృద్ధిని, మేనిఫెస్టోని ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరుతూ, డివిజన్ మొత్తం భారీ ఎత్తున ప్రచారం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుండి మొదలైన ప్రచార యాత్ర, ఇంద్రనగర్, శారదా నగర్, ఆనంద నగర్, భవాని నగర్, భరత్ నగర్, రాజేంద్రనగర్, శాంతి నగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, గాంధీనగర్, శ్రీరామ కాలనీ గుండా ప్రచారం చేస్తూ కెసిఆర్ కామన్ దగ్గర పూర్తయింది.





## మేయర్ జక్క ఇంటింటికీ ప్రచారం

✍ జయభేరి, మేడిపల్లి :

అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు సునాయాసం కాబోతుంది. మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న చామకూర మల్లారెడ్డి ప్రచారంలో జోరు పెంచడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో మేడ్చల్ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంతో పాటు మేడ్చల్ నియోజక వర్గం ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయాన్ని ఇక్కడి ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



## మంత్రి మల్లారెడ్డిని ఎన్నికలలో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

**- మేడ్చల్ లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి**

✍ జయభేరి, మేడిపల్లి :

మల్లారెడ్డి విద్యాసంస్థల కాలేజీ స్టాఫ్ తో బోడుప్పల్, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలోనే కాకుండా మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రలోభాలకు గురి చేస్తున్న మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని వెంటనే ఎన్నికల నుండి' అనర్హుడిగా ప్రకటించాలి. ఓటమి భయంతో ఇలాంటి చేష్టలకు పాల్పడుతున్న మంత్రి మల్లారెడ్డి ని ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి ఎన్నికల కమిషన్ ను పత్రికాముఖంగా కోరారు.



## మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయం లక్ష ఓట్ల మెజార్టీ నే లక్ష్యం

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో హ్యాట్రిక్ సాధించటం ఖాయమని బిఆర్ఎస్ యువజన నాయకుడు సక్కూరి శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. నిరంతరం ప్రజలతో మమేకమై నిత్యం సామాన్యునికి సైతం అందుబాటులో ఉంటూ సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మంత్రి చమకూర మల్లారెడ్డి విజయం తథ్యం అన్నారు.సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయిని గుర్తు చేశారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆర్ అని, మంత్రి మల్లారెడ్డి గెలుపు తథ్యమని లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సక్కూరి అన్నారు.





## బిఆర్ఎస్ లో చేరిన శ్రీ చక్రిపురం వెల్ఫేరు అసోసియేషన్

✍ జయభేరి, చర్లపల్లి:

ఉప్పల్ నియోజకవర్గ, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో శ్రీ చక్రిపురం వెల్ఫేరు అసోసియేషన్ వారు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పలువురు బిఅర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో వారు తన దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలన్నింటికి రేపు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తానని హామీ ఇస్తూనే, చర్లపల్లి డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసి, బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ, అందరితో కారు గుర్తుకు ఓటు వేపించి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## కాంగ్రెస్ లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ

**జయభేరి, మేడ్చల్ :**

బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తూ కార్యకర్తలకు విలువ లేకుండా పోతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీని విడుతున్నట్లు తెలిపారు. మల్లారెడ్డి పార్టీలో ఒక వర్గానికి చెందిన నాయకులకే ప్రాధాన్యత ఇస్తూ ఉద్యమకారులను పక్కన పెడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్,వెంకటేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ నవనిత ఆనంద్,నవీన్ యాదవ్,శంకర్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి,మహేందర్,ఎల్లంపేట్ సర్పంచ్ వెన్నెల రామకృష్ణుడు, ఎంపిటిసి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విజయం ఖాయం
### తోటకూర స్పందన

**జయభేరి, శామీర్ పెట్, నవంబర్11:**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని తోటకూర స్పందన అన్నారు. శనివారం శామీర్ పెట్ గ్రామంలో నిర్వహించిన గడప గడప కి కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ అని తమ పార్టీ తోనే అభివృద్ధి జరిగిందని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ అంటేనే కుటుంబ పాలన అని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను కాపీ కొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మొదటగా అమలు పరుస్తామని మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో బొమ్మరాసిపేట్ ఎంపీటీసీ ఇంద్ర, మండల అధ్యక్షుడు వైస్ గౌడ్, మహేందర్ యాదవ్, యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

**జయభేరి, శామీర్ పెట్, నవంబర్11:**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. శనివారం శామీర్ పెట్ గ్రామంలోని పెద్దమ్మ కాలనిలో మండల అధ్యక్షుడు సుదర్శన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి ప్రచారం లో పాల్గొని వారికి వస్తున్న అభివృద్ధి పథకాల గురించి వివరించారు. మేడ్చల్ ఎమ్మెల్యే గా మల్లారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్, దాసరి బాబు, వంగ వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, మురళి ,వంగ నర్సింహ రెడ్డి, మేడి భాస్కర్, పవన్ ముధిరాజ్, గొలుసుల విష్ణు, తాడెంకుమార్, మహేందర్ ముధిరాజ్, మేడి రాజు, బొలుగుల మహేష్, బత్తిని చందర్, పరశురాం, కుమార్, మహ్మద్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.





## బిఎల్ఆర్ కు భారీ మెజార్టీ పక్కా

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం తెలంగాణ ఉద్యమకారులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డిని నాచారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ నేపథ్యంలో నందికొండ శ్రీనివాస్ రెడ్డి బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించి.. తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత అభివృద్ధి జరింగిందో ఒక్కసారి ఆలోచించి, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జన్ శేఖర్, సదానందం, డాక్టర్ రమేష్, మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, అంజిరెడ్డి, రాంమోహన్ రెడ్డి, కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మాత్రమే కాదు..
# భారత పౌరుడి బాధ్యత..!


**జయభేరి, హైదరాబాద్ :**

> 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తి ఎటువంటి ఒత్తిడి లేకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే హక్కును కలిగి ఉన్నందున ప్రజాస్వామ్యం యొక్క భావజాలం సమర్థించబడటానికి ఓటు హక్కు చాలా ముఖ్యం. కులం, మతం, మతం లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకం. ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి గతులను మార్చే శక్తి ఓటుకు ఉంది.

మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకునే అవకాశం రాజ్యాంగం మనకు కల్పించిన ఒక గొప్ప వరం ఓటు హక్కు. ఓటు హక్కును మనం వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిపూర్ణం అవుతుంది. మనం వినియోగించుకునే ఓటుహక్కుతో దేశం కొన్ని కోట్ల అడుగులు ముందుకు పడి ప్రపంచ శక్తిగా అవతరిస్తుంది. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన బాధ్యత దేశ పౌరులుగా మనందరిపై ఉంది. ఏ ప్రజాస్వామ్య సమాజంలోనైనా ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు. ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో, వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుంది. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత, ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా, వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఓటు హక్కు అనేది ఒక ప్రత్యేక హక్కు మాత్రమే కాదు, మానవ ప్రాథమిక హక్కు. ఇది యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక ద్వారా రక్షించబడింది. అనేక దేశాలలో, ఓటు హక్కు జాతీయ రాజ్యాంగాల ద్వారా కూడా రక్షించబడింది. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఆర్టికల్ 326 ప్రకారం హామీ ఇవ్వబడింది. ఈ ఆర్టికల్ ప్రకారం ప్రతి రాష్ట్రంలోని ప్రజల సభకు మరియు శాసన సభకు ఎన్నికలు వయోజన ఓటు హక్కు ఆధారంగా ఉంటాయి. అంటే, భారత పౌరుడు, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేని ప్రతి వ్యక్తి తగిన శాసన సభ ద్వారా లేదా ఏదైనా చట్టం ద్వారా నిర్దేశించబడవచ్చు. భారతదేశంలో ఓటింగ్ హక్కుల యొక్క అర్థం ఏమిటంటే, దేశంలోని పౌరుడు, 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ భారతీయుడైనా, వారి సంబంధిత నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకున్నట్లయితే, వారికి నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే హక్కును వినియోగించుకోవచ్చు.

18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తి ఎటువంటి ఒత్తిడి లేకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే హక్కును కలిగి ఉన్నందున ప్రజాస్వామ్యం యొక్క భావజాలం సమర్థించబడటానికి ఓటు హక్కు చాలా ముఖ్యం. కులం, మతం, మతం లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకం. ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి గతులను మార్చే శక్తి ఓటుకు ఉంది. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగు పడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి కొన్ని పార్టీలు. నోటుని నినాదంగా ఏర్పరచుకొని ఓటుని వాళ్లకి అనుగుణంగా మార్చుకుంటున్నాయి ఇంకొన్ని పార్టీలు. నోటు తీసుకుని ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాము. డబ్బుకు అమ్ముడుపోయి అవినీతి కుళ్లు రాజకీయాలకు ప్రజలను తప్పుడు దారిలోకి తీసుకుపోతున్నారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నా, సాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలంటే. మన జీవితాలను, తలరాతను మార్చేది ఎన్నికలు. మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయించి నాయకుల తలరాతలను మారుస్తుంది. ఓటు దేశ దిశ, దశను మారుస్తుంది. ఓటు.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వేయడం ముఖ్యం ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలోకి వచ్చే అభ్యర్థి మెజారిటీతో ఎన్నుకోబడాలని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంటే ఓటు వేయడానికి అర్హత ఉన్న ఏ వ్యక్తి అయినా ఎలాంటి ప్రభావం లేదా ఒత్తిడి లేకుండా మరియు వారి కులం, మతం, మతం, ఆర్థిక నేపథ్యం మొదలైన వాటితో సంబంధం లేకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే స్వేచ్ఛను కలిగి ఉండాలి.



**- ఆలేటి రమేశ్, 9948798982.**

# మల్లారెడ్డి సొంత ఆస్తులను పెంచుకోవడంలో
# పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పై లేదు
## మేడ్చల్ లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం.. వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

మల్లారెడ్డి మంత్రిగా ఉండి మేడ్చల్ నియోజకవర్గంలో తన సొంత ఆస్తులను పెంచుకోవడంలో పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పై పెట్టలేదని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం మేడ్చల్ మున్సిపాలిటీలో గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్నిక ప్రచారంలో భాగంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ పట్టణంలో ఇంటిటి ప్రచారంలో పాల్గొని ఈ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్దించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మల్లారెడ్డి గెలిస్తే తన సొంత స్థలంలో ప్రభుత్వ కళశాల ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి గెలిచక మరిచిపోయాడాని విమర్శించారు.మేడ్చల్ ప్రజలకు ఒక్కరికి కూడా రెండుపడకల ఇల్లు ఇవ్వలేదని ఎన్నికలు రాగానే తన కళాశాల సిబ్బందితో ఓటుకు రూ.15 వేలు పంచాలని చుస్తున్నడాని ఆరోపించారు. మల్లారెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం లేదని ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.మంత్రి మల్లారెడ్డి సొంత పార్టీ నాయకులపై నమ్మకం లేదని పార్టీలో కుటుంబ సభ్యుల పెత్తనంతో సంవత్సరాలుగా పార్టీకి సేవ సేస్తున్న నాయకులకు ప్రాధాన్యత లేకపోవడంతో కాంగ్రెస్ లో చేరుతున్నారని పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి,కౌన్సిలర్లు చాప రాజు,భవాని రాఘవేందర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాజశేఖర్, రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.







## దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి
### మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ గౌతమ్

**జయభేరి, మేడ్చల్, నవంబర్11:**

దీపావళి పర్వదినాన్ని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. ఆదివారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని... అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని కలెక్టర్ గౌతమ్ ఆకాక్షించారు..

# మల్లారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**జయభేరి, మేడ్చల :**

మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని, ప్రజల విలువలు కాపాడే వ్యక్తిని ఎన్నుకునేందుకు కంకణబద్ధులు కావాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ తో కలిసి మేడ్చల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి పాలనలో మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం మంటగలుస్తుందని ప్రజాప్రతినిధులకు విలువలు లేకుండా పోయాయన్నారు. డబ్బు,అహంకారం,మదం తప్ప వేరే ఆలోచన విధానం లేని వ్యక్తి మల్లారెడ్డి అని తను డబ్బులతో ఏదైనా కొనవచ్చనే ఆలోచనలో ఉండి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. హుజురాబాద్ లో ఈటల రాజేందర్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ప్రజాస్వామ్యం కూనీ చేసే విధంగా ఎంత డబ్బు ఖర్చు చేసిందో ప్రజలందరికి తెలుసునని ఇక్కడ మేడ్చల్ లో కూడా మల్లారెడ్డి అదే విధంగా వ్యవహరిస్తున్నాడని కానీ హుజురాబాద్ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన విధంగానే మేడ్చల్ లో కూడా ప్రజలు ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకునేందుకు సన్నద్ధమయ్యారని తెలిపారు. అది తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి అవాకులు, చెవాకులు, పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని ఇది సరికాదని మంత్రిగా నువ్వు ఐదేళ్లలో ఏమీ చేసావో, రేపు ఏమీ చేయబోతావో ప్రజలకు చెప్పు కానీ పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ప్రజలు పళ్లు రాలగొడతారని హెచ్చరించారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా తాను ఉన్న సమయంలో జరిగిన అభివృద్దే తప్ప గత ఐదేళ్లలో మల్లారెడ్డి చేసిందేమి లేదన్నారు. మిషన్ దగీరథ నీరు సీఎం కేసీఆర్ గజ్వేలు ఇచ్చి మేడ్చల్ కు ఇవ్వకపోతే నాడు మా మేడ్చల్ కు ఎందుకు ఇవ్వవని కేసీఆర్ తో కోట్లాడి రూ.41 కోట్లతో పనులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చానన్నారు.బీపాలిటెక్నిక్ కళాశాల, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు వంటి ఎన్నో పనులు చేశానని డిగ్రీ కళాశాలను సైతం సీఎం కేసీఆర్ వద్ద మంజూరు చేయించానని కానీ కేసీఆర్ తన బిడ్డ జిల్లాకు తప్ప ఇతర ప్రాంతాలకు ఇవ్వలేదన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రా రెడ్డిని పదవికి రాజీనామా చేయవని అడిగే నైతిక హక్కు మంత్రి మల్లారెడ్డికి లేదన్నారు. గతంలో టీడీపీలో ఎంపీగా గెలిచి టీఆర్ఎస్ లో చేరినప్పుడు నువ్వు ఎంపీ పదవికి రాజీనామా చేసావా చెప్పాలని ప్రశ్నించారు. మల్లారెడ్డి తన ఇంట్లో నుండి పదవి, వాహనాలు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కుటుంబానికి పదవులపై ఆశలేదని రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం పదవులపై ఆశతో కుటుంబ పాలన చేస్తున్నాడని, అదే తరహాలో మల్లారెడ్డి కుటుంబ పాలన చేయాలని చూస్తుందని ప్రజలు గమనించాలని కోరారు. 2018 కేసీఆర్ మల్లారెడ్డి వద్ద డబ్బులు ఉన్నాయనే తనని కాదని ఎమ్మెల్యే టికెట్ అతనికి ఇచ్చాడని, మేడ్చల్ లో మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్రెడ్డిలు యూనివర్సిటీల ఏర్పాటు చేసుకుని ప్రజలకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వీటన్నింటికి ఎందుకు అమలు చేయలేకపోయిందో చెప్పాలన్నారు. దళితబంధు పేరుతో నియోజకవర్గ ప్రజలకు దగా చేశారే తప్ప ఎవ్వరికి దళితబంధు ఇవ్వాలేదన్నారు. తనకు పోటీనే లేదని, మజా లేదు అని చెప్పుకున్నమల్లారెడ్డి ఇప్పుడు ఎందుకు చెర్రుబుర్రులాడుతున్నారో తనకే తెలియాలన్నారు. ప్రజలంతా మార్పు కోరుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి వజ్రశాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తాను గత ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకున్నాని చెప్పిన మల్లారెడ్డి ఇన్ని రోజుల వరకు ఎందుకు బయటకు పెట్టాలేదో చెప్పాలన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు మాట్లాడుతున్న మాటలపై చర్చకుసిద్ధమని అవినీతి నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎవ్వరి వద్ద కమీషన్లు అడగలేదని కానీ మంత్రి మల్లారెడ్డి డబ్బులు డిమాండ్ చేసిన విషయాలు, సంభాషణలు ఎన్నోసోషల్ మీడియాలో ఉన్నాయన్నారు. మేడ్చల్ లో తన మార్కు రాజకీయం ఇంకా చూసేది ఉందన్నారు.



# ఎన్నికలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు

## ఎస్పీ రాహుల్ హెగ్డే IPS.. చేయవలసిన, చేయకూడని అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం




**జయభేరి, సూర్యాపేట :**

ఎన్నికల్లో పోలీసు బందోబస్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే IPS. హాజరైన అదనపు ఎస్పి నాగేశ్వర రావు, DSP లు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, జిల్లాలో ఉన్న CI లు, IT కోర్, కమ్యునికేషన్ సిబ్బంది హాజరైనారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది చేయవలసిన, చేయకూడని విధివిధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి పలు అంశాలపై ఎస్పీ గారు సూచనలు చేసినారు. ఎన్నికలకు, ఓటర్లకు రక్షణ కల్పించడం, ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పటిష్టంగా అమలు చేయం పోలీసు ముఖ్య విధి అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సిబ్బంది ఎన్నికల డ్యూటీ పై పూర్తి అవగాహన, రోల్ క్లారిటీ కలిగి ఉండాలి, ఒత్తిడి లేకుండా పని చేయాలి. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన ప్రతి అధికారితో సమన్వయంగా పని చేయాలి. పారామిలిటరీ సిబ్బందిని ప్రణాళిక బద్దంగా నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో నియమించాలి. ఎన్నికల అధికారి అనమతి లేని వారిని, గుర్తింపు లేని వారిని పోలింగ్ బూత్ లోకి అనుమతించవద్దు. ఎన్నికల ముందు రోజు నుండి స్థానికేతరులు గ్రామాల్లో సంచరించకుండా ముందస్తు నిఘా ఉంచాలి. పోలింగ్ బూత్ ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెక్ చేసుకోవాలి. స్ట్రాంగ్ రూంల నుండి పోలింగ్ కేంద్రాలకు EVM లను తరలించడం, వాటికి రక్షణ కల్పించడం, పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ కేంద్రాలకు తరలించడం లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ఠమైన భద్రత ఉండాలి అని తెలిపినారు. ఇతరులకు అవకాశం ఇవ్వొద్దు, వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పని చేయాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని తెలిపినారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై పూర్తి నిఘా ఉంచాలి, అనుచిత ప్రవర్తన, అనుచిత పోస్ట్ లు పెట్టేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి, జిల్లా కేంద్రంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగినది, ఈ సినిమా విభాగాల నుండి సోషల్ నేటవర్క్స్, సోషల్ మీడియా పూర్తి నిఘా ఉంటుంది అన్నారు. అన్ని పోలింగ్ మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఉంటుంది, సంభందిత అధికారులతో సమన్వయంతో పని చేస్తూ ప్రతి పోలింగ్ బూత్ వద్ద పటిష్ఠమైన ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల లోపు ఓటర్ ను మాత్రమే అనుమతించాలి. 100 మీటర్ల లోపు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి, బారికెడ్ లు ఏర్పాటు చేయాలి. పార్టీ జెండాలు, పాంప్లెట్స్, గుర్తులు ఉండవద్దు అని తెలిపినారు. అక్రమ మద్యం, నగదు రవాణా, ఇతర విలువైన వస్తువులు రవాణా బహుమతుల ప్రలోభాలు నిరోధించాలి అన్నారు. ఎలాంటి చిన్న అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వొద్దు అని కోరినారు. ట్రబుల్స్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలి, పిర్యాదులు త్వరగా పరిశీలించి కేసులు నమోదు పారదర్శకంగా ఉండాలి అన్నారు. ఎన్నికల నియమావళి అములులో ఉన్నది పౌరులు బాధ్యతగా ఉండాలి, శాంతి భద్రలకు విఘాతం కలిగించిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘించి కేసులు తప్పవు అని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు, ఓటర్లు భాగస్వామ్యం కావాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేసినారు.



# దళిత బహుజన లా వ్యతిరేకి కెసిఆర్ ను గద్దె దింపాలి

**జయభేరి, సూర్యాపేట :**

జిల్లా కేంద్రంలోని 45,46,47 వార్డుల నుండి బీఎస్పీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, గాండూరి రమేష్ ల సమక్షంలో బీఎస్పీ లో చేరికల సందర్భంగా వారు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల కాలంలో జరగని అవినీతి అక్రమాలు కేవలం ఈ పది సంవత్సరాలలో కెసిఆర్ అండ్ కో ఫ్యామిలీ ద్వారా ఈ తెలంగాణలో జరిగింది బహుజనలందరూ ఏకమై ఓటుతో కేసిఆర్ కు బుద్ధి చెప్పాలని బహుజన్ అభివృద్ధికై పాటుపడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని అంబేద్కర్ సిద్ధాంతం కాన్సీరామ్ ఆశయం కుమారి మాయావతి, ఆశ సాధన కోసం బీఎస్పీ ప్రతి ఒక్క కార్యకర్త పాటుబడి ఒట్టే జానయ్య యాదవ్ నీ గెలిపించాలని పిలుపునిచ్చారు.



# బీఎస్పీలో చేరిన పచ్చిపాల ప్రియాంక మధు

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని చివ్వేంల మండలం గుంపుల గ్రామానికి చెందిన మూడవ వార్డు మెంబర్ పచ్చిపాల ప్రియాంక మధు శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకుల నాయకుల పెత్తనం తగ్గాలంటే బహుజన బిడ్డ జానయ్య యాదవ్ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు.

# ఉదయం పూట గ్రామాలలో సుడి గాలి ప్రచారం

## సూర్యాపేట నియోజక వర్గ బీఎస్పీఎమ్మెల్యే అభ్యర్థి.. బహుజన తల్లుల బాధలు తెలుసుకున్న శ్రీమతి వట్టేరేణుక.. అందులో భాగముగా వినూత్న శైలి లో ఓట్లు వేయాలి అని అభ్యర్థించారు

**జయభేరి, సూర్యాపేట :**



మన గ్రామాలలో బహుజన తల్లులు టిఫిన్ లు చేసుకొని తినలేని పరిస్తితి లో ఉన్నారు అని తెలుసుకొని భావోద్వేగానికి గురి అయ్యారు. అలాగే గంగిరెద్దుల తల్లులతో మాట్లాడి ఇప్పటి వరకు ఎక్కడ వార్డ్ మెంబర్ లు కూడా అవ్వని స్థితి ని గమనించి బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ఈ సారి రాజ్యాంగబద్ధంగా అన్ని కులాలకు అని వర్గాలకు బహుజన సమాజ్ పార్టీ అవకాశం ఇస్తాము అని హామీ ఇచ్చారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాల గడుస్తున్నా దేశంలో సంచార జాతులైన వీరికి ఏ ఒక్క పదవి గాని ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగం గానీ మంచి కూడు ,మంచి నీరు, ఒక గూడు లేని పరిస్థితి అగ్రకుల వర్గాల పాలనలో ముఖ్యంగా కెసిఆర్ పాలబలో అన్యాయం జరిగిందని ఆవేదం వ్యక్తం చేశారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగి లేకపోవడాన్ని చూసి నివ్వెర పోయారు. బహుజన రాజ్యం వస్తే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు అమలు చేస్తాము అని తెలియ చేశారు. బీసీ ల జన గణన చేస్తాము అని తెలియ చేశారు. ఈ కార్య క్రమం లో మాట నాగమణి, ఉపేంద్ర, అంజమ్మ, స్వాతి , జక్కిలి జయమ్మ, లింగమ్మ, పుష్ప, సుమలత, చిన్నారి, నాగమ్మ, రేణుక స్వేరో నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బలపడుతున్న బహుజన వాదం

**జయభేరి, సూర్యాపేట :**

పట్టణంలోని 45, 46, 47, 16, 30 వార్డుల నుంచి 800 మంది మహిళలు శనివారం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కు రాజీనామా చేసి బిఎస్పీ పార్టీ సూర్యాపేట పట్టణ ఇన్చార్జి గండూరి కృపాకర్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కళావతి, అమృతమ్మ, నాగమణి ,సుమలత, అరుణ, వినీత, కవిత, కరుణ, మౌనిక, లలిత, దేవమ్మ, మంగమ్మ, మాధవి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, బీఎస్పీ జిల్లా నాయకులు చాంద్ పాషా, మీరా అక్బర్, కుంభం నాగరాజు, కోల శ్రీను, కొండ నయోమి తదితరులు పాల్గొన్నారు.



# బహుజన వాదానికి ఆకర్షితులై బీఎస్పీ లో చేరిక

**జయభేరి, సూర్యాపేట :**



సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని పెన్ పహాడ్ మండలం మేఘ్య తండా గ్రామ పంచాయతీకి చెందిన 50 కుటుంబాలు శనివారం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, కరువ, వినోద్, రమేష్, నరసింహ విజయ, సైదమ్మ, పుష్పలత, మంగమ్మ, సుశీల, నీలా, అరుణ, కృష్ణ, సతీష్ లతోపాటు 50 కుటుంబాలకు చెందినవారు బిఎస్పీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ సూర్యాపేట పట్టణ ఇన్చార్జి గండూరి కృపాకర్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు చాంద్ పాషా, కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతి షాక్

**జయభేరి, మునుగోడు :**

మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏ గా పోటీ చేసిన పాల్వాయి స్రవంతి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గించారని ఆవేదన తెలిపిన పాల్వాయి స్రవంతి. నేడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో కాదు కేవలం డబ్బు డబ్బు అనే నినాదం తో నడుస్తుంది. ఎంతో మందిని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ నిలువేత్తున వేలం పాట గా మారింది. పార్టీ ఫిరాయింపు దారులతో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది. ఈరోజు ఏం మొఖం పెట్టుకొని ప్రజల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయమని అడుగుతారు. కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి బ్రదర్స్ ది అని అనడం తో కాంగ్రెస్ పార్టీ లో ఏం జరుగుతుంది. ఇన్ని రోజులు నేను కాంగ్రెస్ పార్టీ నా వంతుగా కృషి చేస్తూ పని చేశాను. కానీ నేడు జరుగుతున్న పరిణామాల ను చూసి కాంగ్రెస్ పార్టీ ని విడాల్సి వస్తుంది. భావోద్వేగానికి గురై కంట తడి పెట్టిన పాల్వాయి స్రవంతి. ఒక బ్రోకర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది.



**బహుజన సమాజ్ పార్టీ సూర్యా పేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గెలుపు కోసం గడప గడప ప్రచారం కొనసాగిస్తున్న 9వ వార్డు ఇన్చార్జి ఏశబోయిన మల్లేష్ యాదవ్, మరియు , సతీషు పాంపాటి, ఉప్పల జయశంకర్ రాపోలు సంపత్, లావణ్య, , కమలమ్మ, పందిరి సరస్వతి, సాయిరేఖ, కే. శోభన్ బాబు యాదవ్, ఉపేందర్, సైనికపురి కాలనీ, 9 వార్డు ప్రజలు పాల్గొన్నారు.**







# అన్ని దుకాణాలు ఒక్కచోటనే ఎందుకు..?

# ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు..?




**జయభేరి, సూర్యాపేట :**

ఫైర్ సేఫ్టీ అధికారులు ఎన్వోసీ ఇవ్వకున్నా దుకాణాలు ప్రారంభించి అధిక రేట్లతో దర్జాగా వ్యాపారం చేస్తున్న టపాసుల దుకాణదారులు. అనుమతులు లేని దుకాణాలు 36 పక్కపక్కనే. దరఖాస్తులు ఇచ్చి వెళ్లారు తప్ప మేము ప్రారంభించుకోమని చెప్పలేదంటున్న అధికారులు. రాజేంద్రనగర్ సంఘటన సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పునరావృతం కానుందా...?? జిల్లాలో కొన్ని పట్టణాలలో ఐదు చొప్పున ఒకచోట పెట్టగా... ఇక్కడ పక్క పక్కన 36 ఎందుకు పెట్టారు అనుమతులు ఎవరిచ్చారు. జనావాసాల మధ్య పట్టణం నడిబొడ్డున 36 దుకాణాలు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే పరిస్థితి ఏంది. కాసులే లక్ష్యంగా మాకేం కాదంటూ ఫైర్ సేఫ్టీని గాలికి వదిలేసిన దుకాణదారులు. బాధ్యులైన అధికారులు బాధ్యత తీసుకోవాలని ప్రజల వేడుకలు.



# మమదాపురం నుంచి వార్డు మెంబర్ చేరిక

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్ పహాడ్ మండలం మమదాపురం గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ మామిడి జానమ్మ ఆదాం తోపాటు 10 కుటుంబాల సభ్యులు శనివారం టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బి ఎస్ పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీంపంగు నాగరాజు, ఆవుల అంజయ్య, గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

## అంబర్పేటలో కాలేరు కు అన్ని వర్గాల మద్దతు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11

అంబర్పేట నియోజకవర్గం లో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతు పలుకుతున్నారని అంబర్పేట ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు.ఈ రోజు కాచిగుడా డివిజన్, బసంత్ కాలనీ మరియు ఓల్డ్ బసంత్ థియేటర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ డివిజన్ ప్రెసిడెంట్ భీష్మ దేవ్, డా శిరీష ఓం ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు దిడ్డి రాంబాబు , పార్టీ నేతలు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్ర ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ప్రజలు, మరియు పెద్ద సంఖ్యలో అక్కడ నివసిస్తున్న జైన్ సముదాయ వర్గాల వారికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు మరియు జైన్ సమాజం కోసం చేస్తున్న కృషిని తెలిపి, బీఆర్ఎస్ ను గెలిపించవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు ప్రభుత్వం అందించిన సంక్షేమంతో సంతృప్తి వ్యక్తం చేయగా, జైన్ సంఘాల నాయకులు సీఎం కేసీఆర్ జైన్ సమాజానికి అండగా నిలవడమే కాకుండా, గత నెలలో, తమకు ప్రత్యేక భవనం నిర్మించుకోవడానికి రెండు ఎకరాల భూమిని కుడా అందించి చాలా పెద్ద తోడ్పాటు అందించారని పేర్కొంటూ, తామందరం కాలేరు వెంకటేష్ కి మద్దత్తు ఇస్తామని ప్రకటించారు.కాచిగుడా డివిజన్, బసంత్ కాలనీ మరియు ఓల్డ్ బసంత్ థియేటర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీ భీష్మ దేవ్,డా. శిరీష ఓం ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీ దిడ్డి రాంబాబు గార్లు, పార్టీ నేతలు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్ర ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ప్రజలు, మరియు పెద్ద సంఖ్యలో అక్కడ నివసిస్తున్న జైన్ సముదాయ వర్గాల వారికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు మరియు జైన్ సమాజం కోసం చేస్తున్న కృషిని తెలిపి, బీఆర్ఎస్ ను గెలిపించవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు ప్రభుత్వం అందించిన సంక్షేమంతో సంతృప్తి వ్యక్తం చేయగా, జైన్ సంఘాల నాయకులు సీఎం కేసీఆర్ జైన్ సమాజానికి అండగా నిలవడమే కాకుండా, గత నెలలో, తమకు ప్రత్యేక భవనం నిర్మించుకోవడానికి రెండు ఎకరాల భూమిని కుడా అందించి చాలా పెద్ద తోడ్పాటు అందించారని పేర్కొంటూ, తామందరం కాలేరు వెంకటేష్ మద్దత్తు ఇస్తామని ప్రకటించారు.

## పవర్ లిఫ్టింగ్ లో ఏపీ నిట్ విద్యార్థికి కాంస్య పతకం

జయభేరి, తాడేపల్లిగూడెం :

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్)లో ఈసిఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి టి.మంజునాథ్ పవర్ లిఫ్టింగ్ , బాడీ బిల్డింగ్ పోటీల్లో కాంస్య పతాకాన్ని సాధించాడు. కోల్ కత్తాలోని ఎన్ఐటి దుర్గాపూర్ లో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ ఎన్ఐటీ పోటీలకు దేశంలోని 28 ఎన్ఐటీల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఏపీ నిట్ విద్యార్థి మంజునాథ్ 100 + విభాగంలో పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఆయా పోటీల్లో కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, మంజునాథ్ ను, వివిధ పోటీల్లో నాలుగు, ఐదు స్థానాలు సాధించిన క్రీడాకారులను శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ నిట్ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేయటం అభినందనీయమని కొనియాడారు. మంజునాథ్ స్ఫూర్తితో మిగిలిన క్రీడాకారులు కూడా వివిధ పోటీల్లో రాణించి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తుండటం గర్వకారణంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, సాస్ ఫ్యాకల్టీ ఇంచార్జ్ డాక్టర్ కిరణ్ తీపర్తి, ఆచార్యులు డాక్టర్ వి సందీప్, డాక్టర్ జి.కిరణ్ కుమార్, సాస్ అసిస్టెంట్ లు డాక్టర్ టి.సంధ్యారాణి, డాక్టర్ వి.శ్రీనివాస్, డాక్టర్ కేవీవి సాయిరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## దళిత ఉద్యోగుల సంక్షేమం అభివృద్దే మేడ్ లక్ష్యం

జయభేరి, తాడేపల్లిగూడెం :

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత ఉద్యోగుల సంక్షేమం అభివృద్ధే మేడ్ లక్ష్యం అని మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అన్నారు. శనివారం స్థానిక హంగ్రీ బడ్స్ హోటల్ లో మోడల్ అసోసియేట్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ జిల్లా సమావేశం కండెల్లి వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దేవపాల్ మాట్లాడుతూ దళిత ఉద్యోగులందరూ ఐక్యత కలిగి ఉండాలన్నారు. ఐక్యతతోనే సమాజంనుంచి ఎదురౌతున్న వివక్షతను ఎదుర్కోవడంతోపాటు సమస్యలు కూడా పరిష్కారం అవుతాయన్నారు. ఆర్థికంగా స్థిరపడిన దళిత ఉద్యోగులు తోటి నిరుద్యోగులకు, ఉన్నత చదువులు చదివే వారికి తమ వంతు మానవతా దృక్పదంతో సహకరించాలని కోరారు. మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ దళిత ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని. వాటిని గత 5 సంవత్సరాలుగా పరిష్కరించి వారికి దిక్సూచిగా మేడ్ పనిచేస్తుందన్నారు. డాక్టర్ బి. ఆర్. అంభేద్కర్ భావజాలంతో ఉద్యోగులందరూ పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ ఉ ద్యోగులందరూ మేడ్లో సభ్యులుగా చేరాలని కోరారు. దళిత ఉద్యోగుల సంక్షేమం తమ లక్ష్యమని వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ఆయన తెలిపారు. అనంతరం నూతన జిల్లా కమిటీని నియమించారు. మేడ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా కండెల్లి వెంకట్ ప్రధాన కార్యదర్శిగా ముప్పిడి లిల్లీ గ్రేస్ ను నియమించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం మేడ్ అధ్యక్షులుగా గెడ్డం వినోద్, ప్రధాన కార్యదర్శిగా కొడవటి వెంకటేష్ లను నియమించారు. తణుకు మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సి.హెచ్. ప్రియాంక, ఏడిద వెంకట్రావు, భీమవరం మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కడిమి అరుణ్ కుమార్, పి.రత్నాకర్, నరసాపురం మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సవరపు వెంకటేశ్వరారవు, గెడ్డం షాలేమ్ రాజు, ఆచంట నుండి కాకినాడ లిల్లి, పాలకొల్లు కండెల్లి శ్రీనివాస్లను నియమించారు.

## రేవంత్ నోరు అదుపులో పెట్టెకోవాలి

జయభేరి, హైదరాబాద్ :

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన బాష మార్చుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం తెలంగాణ భవన్ లో నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యే అభ్యర్థులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాద్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నాంపల్లి, కంటోన్మెంట్, గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఆనంద్ గౌడ్, లాస్య నందిత, నంద కిషోర్ వ్యాస్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గబీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల లో జరుగుతున్న ప్రచార సరళి, ఈ నెల 17 నుండి జరిగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో, 25 వ తేదీన జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్ల పై చర్చించారు. అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నోటికి అడ్డు అదుపూ లేని ఒక మూర్ఖుడిని పిసిసి అధ్యక్షుడిగా నియమించిందని విమర్శించారు. ఉన్నత పదవులలో ఉన్న వారిపై వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించక పోవడం విచారకరం అన్నారు. తాము అంతకంటే ఎక్కువగా మాట్లాడగలమని, మాకు సంస్కారం అడ్డు వస్తుందని చెప్పారు. ప్రజలు కూడా గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మీ పార్టీ ఎన్నికల ప్రచారంలో మీ విధానాల పై ప్రజలకు వివరించాలే కానీ పరుష పదజాలం ఉపయోగించడంపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్ లు తమను తాము అతిగా ఊహించుకుంటున్నారని, తమ తమ నియోజకవర్గాలలో ఓడిపోతామని తెలిసి తమ పార్టీ అధిష్టానాల మెప్పు కోసం ముఖ్యమంత్రి పై పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఓడిపోతాననే భయంతోనే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అంబర్ పేట నియోజకవర్గంలో పోటీకి దూరం గా ఉన్నారని విమర్శించారు. రెండు సీట్లు కూడా గెలవని బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# మార్పు రావాలంటే.. కాంగ్రెస్ గెలవాలి

### రామగుండంలో రాజ్ ఠాకూర్ గెలుపుతోనే ప్రజలకు న్యాయం

### గోదావరిఖని ఎన్నికల ప్రచార బేరిలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

జయభేరి, రామగుండం, నవంబర్ 11



రామగుండం ప్రజలకు న్యాయం జరగాలి అంటే రాజ్ ఠాకూర్ గెలవాలని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు గోదావరిఖనిలో జరిగిన ఎన్నికల ప్రచార భేరి లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె సైరన్ను మోగించి రాష్ట్రం వచ్చేంతవరకు విశ్రమించని సింగరేణి బొగ్గు గని కార్మికులు ఉన్న రామగుండం నియోజకవర్గం రాష్ట్రానికి వెలుగుల్నిచ్చిన రామగుండం కెసిఆర్ ఆమె కుమార్తె కవిత స్థానిక శాసనసభ్యుడు చందర్ దోపిడి విధానాల వల్ల చీకటి మయం అయిపోయిందని ఈ పరిస్థితి పోవాలంటే "మార్పు రావాలి కాంగ్రెస్ గెలవాలి" అని ఆయన ప్రజలతో నినాదాలు చేయించారు. సింగరేణి బొగ్గు కని లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీరాలన్న ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల పనులు ఆగాలన్న భూదోపిడి ఇసుక దోపిడీ బొగ్గు దోపిడీ బూడిద దోపిడి ఈ ప్రాంతంలో ఆగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యావత్ ప్రజల సంక్షేమానికి 6 గ్యారంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తెలంగాణ వచ్చిన ఈ తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో పెద్ద నగరంగా వెలుగొందాల్సిన రామగుండన్ని చీకటి మాయం చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులు దక్కుతుందని, ఓపెన్ కాస్ట్ తో రామగుండం బొందల గడ్డగా మార్చిన ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరేషన్ తోపాటు కార్మిక కర్షక యువత మహిళ రైతు కూలీ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందనిఅని ఆయన అన్నారు. రాష్ట్రంలో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని రామగుండం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. శాసన సభ్యుడిగా తనను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంథని శాసనసభ్యులు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల శ్రీధర్ బాబు, ఐ ఎన్ టి యు సి నాయకులు జనక్ ప్రసాద్ రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు ఏమి చేయని మోడీ కి తిరిగే హక్కు లేదు

జయభేరి, సూర్యాపేట :



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని పదేళ్లు గడిచిన ఎస్సీ వర్గీకరణ చేయని మోడీ తెలంగాణ లో తిరిగే హక్కు లేదని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. మోడీ గో బ్యాక్ అంటూ టిఎమ్ఆర్పిఎస్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రం లోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రెండు సార్లు ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రదాని నరేంద్ర మోడీని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా కలిసి కోరినా స్పందించని మోడీ తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు కోల్పోయాడనీ అన్నారు.బిజెపికి కేంద్రంలో పూర్తి మెజారిటీ ఉన్న ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పదేళ్లుగా మాదిగలను మరచి నేడు ఓట్ల రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. వర్గీకరణ పేరుతో మాదిగలను నమ్మించి వంచించిన మోడీకి తెలంగాణ మాదిగలంతా ఏకమై బుద్ధి చెబుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి బోడ్డు మల్సూర్, జిల్లా ఉపాధ్యక్షులు పాతకోట్ల రమేష్, పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు, నెమ్మాది సైదులు, పలు మండలాల అధ్యక్షులు బోల్లే అశోక్, వగ్గు రవి, నాయకులు సూరారపు నాగయ్య, కత్తి సైదులు, గంగారపు తరుణ్, గంగారపు సైదులు, ఎడవెల్లి చంటి, గంగారపు ప్రవీణ్, పట్టణ బాధ్యులు అరుణ్, తల్లాడ రాజు, ఎడవెల్లి నాగేందర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వాహన ర్యాలీ లు లేకుండా చూడాలి

**ప్రచారం పేరుతో కాలుష్యం పెంచుతున్నారు**
**వాహన ర్యాలీలపై నియంత్రణ పాటించాలి**
**ఎన్నికల సంఘం పర్యవేక్షణ ముమ్మరం చేయాలి**
**రాజకీయ పార్టీలకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వినతి**

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 11

గెలుపు ఆరాటంలో వందల వాహనాలతో కాలుష్యాలు పోగుపెడుతున్నారని, తక్షణమే వాహన ర్యాలీలకు బ్రేక్ వేయాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసింది. శనివారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య బాగ్ లింగం పల్లి కౌన్సిల్ కార్యాలయంలో మాట్లాడుతూ... వ్యవస్థ సంక్షేమానికి పాటు పడాల్సిన రాజకీయరంగం ఎన్నికల పేరుతో ధ్వంస రచనకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు వారి మెహర్బానీ కోసం ప్రచారంలో నిబంధనలకు మించి, పర్యావరణానికి విఘాతం జరుగుతున్నా ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యాల కారణంగా మొన్నటి కరోనా విపత్తు సృష్టించిన నష్టం మరిచిపోరాదని ఆయన పార్టీలకు గుర్తు చేశారు. ప్రతి రాజకీయ పార్టీ విజ్ఞత పాటించి ప్రచారంలో వాహన శ్రేణి లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం కూడా మరింత నిఘా పెంచి తన వంతు పాత్ర నిర్వర్తించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

## బీఎస్పీ పార్టీలో భారీ చేరికలు

జయభేరి, సూర్యాపేట :



సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూర్ (s) మండలం ఏపూర్ తండా, క్రిష్ణ సముద్రం, వీర్య నాయక్ తండా గ్రామాల నుంచి 200 మంది శనివారం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పీ పార్టీలో చేరారు. క్రిష్ణ సముద్రం నుంచి సల్లగుండ్ల ఉపేందర్, సందీప్, అజయ్, వంశీ, మనోజ్, ప్రవీణ్, నవదీప్, రాము, సైదులు, మహేష్, సతీష్, మణికంఠ తదితరులు బిఎస్పీ పార్టీలో చేరారు. ఏపూర్ తండా నుంచి వాంకుడోత్ శంకర్, బావుసింగ్, గణేష్, రవీందర్, మోహన్, రాజేష్ ప్రసాద్, వెంకన్న, భాను, నరేష్, మహేష్, ప్రశాంత్ తదితరులు బిఎస్పీ పార్టీలో చేరారు. వీర్యనాయక్ తండా నుంచి చల్ల వెంకన్న ఆధ్వర్యంలో నెహ్రూ, నాగు, బాబు, చంద్రు, లాలు, వీర తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ సూర్యాపేట పట్టణ ఇన్చార్జి గండూరి కృపాకర్, కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు చాంద్ పాషా, కుంభం నాగరాజు, బెల్లి సైదులు, ఆవుల అంజయ్య, మీరా అక్బర్, మున్నా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించండి

జయభేరి, సూర్యాపేట :



నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్ నగర్, కోదాడ సీపీఎం అభ్యర్థులైన మల్లు లక్ష్మీ, మట్టి పల్లి సైదులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానికమల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడుతూకార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలుప్రజలకిచ్చిన హామీలుఅమలు చేసే పార్టీలు కావని, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలల్లో సిపిఎం అభ్యర్థులను పంపించాలని ఆయన అన్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారధులు అయిన మల్లు లక్ష్మి, మట్టి పల్లి సైదులు ను గెలిపించాలని కోరారు. చట్టసభలో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. శాసనసభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల, మహిళల, ఉద్యోగ, నిరుద్యోగ యువతి, యువకుల, విద్యార్థుల, చేతి వృత్తిదారుల, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజల సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరి రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోదాడ సిపిఎం అభ్యర్థి మట్టి పల్లి సైదులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండా వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, పులుసు సత్యం, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న జగిత్యాలలో ఉద్యమకారుల సదస్సు

జయభేరి, జగిత్యాల


పదేండ్ల తెలంగాణ పాలన, అమరుల ఆశయాలపై జగిత్యాల జిల్లా కేంద్రములో ఈనెల 18 శనివారం తెలంగాణ ఉద్యమకారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఉద్యమాల జెఎసి నాయకులు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథసారథి, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ యం.కోదండరాం తో పాటు పలువురు వక్తలు హాజరు కానున్నట్లు ఆయన సూచించారు. జర్నలిస్టులు, కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు, విద్యార్థులు, యువత, తెలంగాణ ఉద్యమంలో కృషి చేసిన జెఎసి నాయకులు, జెఎసి సభ్యులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, కార్మికులు, కర్షకులు తదితరులు ఈ సదస్సులో పాల్గొని విజయ వంతం చేయాలని చుక్క గంగారెడ్డి పిలుపు నిచ్చారు.


## విశ్వ జ్ఞానం విద్యతోనే సాధ్యం

జయభేరి, కౌతాళం

విశ్వ జ్ఞానం విద్యతోనే సాధ్యమని తాసిల్దార్ రామేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల ,, ఉన్నత విజయాలను సాధించిన ప్రముఖుల వేషధారణ తో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీని ఉద్దేశించి అంబేద్కర్ ,వైయస్సార్ ,కూడలిలో తాసిల్దార్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభా హై స్కూల్ యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నిభ్యసించి చెడు అలవాట్లకు,, చెడు స్నేహాలకు,, దూరంగా ఉండి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని అప్పుడే మీరు ఉన్నతమైన జీవితంలో అడుగుపెడతారని సూచించారు . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సయ్యద్ దూద్ భాష, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రతిభ హై స్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ పిర్, ఉపాధ్యాయులు సయ్యదా సబిహా, జయలక్ష్మి రామలక్ష్మి ముంతాజ్ రాజు, పరమేష్, భీమేష్, శిరీష, సునీల్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్ మరియు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సల్మాన్ ఖాన్ 'టైగర్ 3'లో యంగ్ టైగర్..?





టైగర్ ఫ్రాంఛైజీలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ సెట్ చేశాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడు ఇదే జోనర్‌లో టైగర్ 3 రాబోతుంది. మనీశ్ శర్మ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. దీపావళి కానుకగా ఈ సినిమా నవంబర్ 12 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా కొన్ని గంటలే మిగిలివుంది. ఈ నేపథ్యంలో ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే 'టైగర్ 3 సినిమాటిక్ యూనివర్స్‌లో పఠాన్‌గా షారుక్ ఖాన్, మేజర్ కబీర్ ధలీవాల్ పాత్రలో హృతిక్‌రోషన్ గెస్ట్ రోల్స్‌లో రానున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈ స్పై యూనివర్స్‌లోకి తాజాగా మరో స్టార్ హీరో ఎంటర్ అయ్యాడు. ఇంతకీ అతను ఎవరో కాదు. టాలీవుడ్ స్టార్ హీరో యంగ్‌టైగర్ ఎన్టీఆర్. అవును.. 'టైగర్ 3'లో తారక్ స్పెషల్ కామియో ఉన్నట్లు తెలుస్తుంది. యష్ రాజ్ ఫిలిమ్స్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న 'వార్ 2'లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఎన్టీఆర్ విలన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. అయితే తాజాగా ఈ రోల్‌కి సంబంధించి 'టైగర్ 3' లో ఇంట్రో ఉండనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇది నిజమో కాదో అన్నది తెలియాలంటే రేపు విడుదలవుతున్న టైగర్ 3 చూస్తేనే తెలుస్తుంది. యాక్షన్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను దీపావళి కానుకగా నవంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమా ఏకకాలంలో రిలీజ్ కాబోతుంది. యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ సినిమాలో సల్మాన్‌కు జోడీగా బాలీవుడ్ భామ కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక గతంలో ఈ సిరీస్‌లో తెరకెక్కిన ఏకా థా టైగర్, టైగర్ జిందా హే సినిమాలు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్ళను సాధించాయి.

# లంగా ఓణీలో మెరిసిపోతున్న జాన్వీ, ఖుషి కపూర్

అలనాటి తార దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. బాలీవుడ్‌లో చేసినవి కొన్ని సినిమాలైనా.. తనదైన గ్లామర్ మరియు యాక్టింగ్‌తో యూత్‌కు ఆరాధ్య హీరోయిన్ అయింది. అయితే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి చాలా కాలమే అయినా ఈ భామకు సరైన బ్రేక్ రాలేదు. కానీ మంచి నటిగా మాత్రం నిరూపించుకుంది. ఇక ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా వస్తున్న దేవర చిత్రంలో కథనాయికగా నటిస్తుంది. అయితే ఎప్పుడు వెస్టర్న్ డ్రెస్‌లలో కనిపించే జాన్వీ తాజాగా సాంప్రదాయ లుక్‌లో కనిపించింది. దీపావళి పండగ సందర్భంగా బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ఇచ్చిన పార్టీలో జాన్వీ కపూర్ ఈమె సోదరి ఖుషి కపూర్ లంగా ఓణీలో మెరిసిపోతూ ఫోటోలకు ఫోజులిచ్చారు. జాన్వీ.. ఊదా రంగు కలర్‌లో, ఖుషి లైట్ గ్రీన్ అండ్ పింక్ కలర్ ఓట్‌ఫిట్‌లో మెరిశారు. కాగా.. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు దేవర సినిమా నుంచి రీసెంట్‌గా లంగా ఓణీలో విడుదలైన జాన్వీ కపూర్ లుక్ అభిమానులను బాగా ఆకట్టుకుంది.





# రష్మిక డీప్‌ఫేక్ వీడియో.. మెటాకు ఢిల్లీ పోలీసుల లేఖ

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కు సంబంధించిన డీప్‌ఫేక్ వీడియో ఒకటి ఇటీవలే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పలువురు సినీ ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఐటీ శాఖ కూడా ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. మార్ఫింగ్ వీడియోపై ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ వీడియో ఏ అకౌంట్ నుంచి తొలుత అప్‌లోడ్ అయ్యిందో అందుకు సంబంధించిన యూఆర్‌ఎల్ వివరాలను అందించాలంటూ ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ను కోరారు. అదేవిధంగా నకిలీ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారి వివరాలను కూడా అందించాలని కోరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు మెటా సంస్థకు ఢిల్లీ పోలీసులు లేఖ రాసినట్లు తెలిపాయి. రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్ అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. ఇక దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలువురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మొదలుకుని, విజయ్ దేవరకొండ, నాగ చైతన్య, సాయి ధరమ్ తేజ్, మృణాల్ ఠాకూర్, కీర్తి సురేశ్ ఇలా టాలీవుడ్ ప్రముఖులు అందరూ రష్మికకు మద్దతుగా నిలిచారు. దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వీడియోకు సంబంధించి ఢిల్లీ మహిళా కమిషన్ కూడా స్పందించింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులకు నోటీసు పంపింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

# స్టార్ హీరోయిన్లకు చంద్రమోహనే ఫస్ట్ హీరో





**చంద్ర మోహన్...** ఈ తరం ప్రేక్షకులకు ఆయన క్యారెక్టర్ ఆర్టిస్టుగా తెలుసు. కానీ, ఆయన కెరీర్ హీరోగా మొదలైంది. అయితే... ఆ తర్వాత సరైన, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దాంతో డబ్బు కోసం ఇబ్బంది పడటం ఇష్టం లేక... క్యారెక్టర్ ఆరిస్టుగా మారి వరుస సినిమాలు చేశారు. 'సిరిసిరి మువ్వ' సినిమాతో మళ్ళీ హీరోగా బ్రేక్ వచ్చింది. 'పదహారేళ్ళ వయసు' సినిమాతో హీరోగా ఆయన వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.చంద్రమోహన్ సరసన సుమారు 60 మంది హీరోయిన్లు నటించారు. అందులో చాలా మంది స్టార్ హీరోయిన్లు అయ్యారు. అప్పట్లో 'చంద్ర మోహన్ పక్కన ఫస్ట్ సినిమా చేస్తే స్టార్ హీరోయిన్ కావడం గ్యారెంటీ' అని పేరు వచ్చింది. ఒకటి రెండు సినిమాలు చేసి సక్సెస్ కాని హీరోయిన్లు సైతం ఇండస్ట్రీలో బిజీ కావడానికి చంద్ర మోహన్ సరసన యాక్ట్ చేయడానికి ఇంట్రెస్ట్ చూపించేవారు. బాలనటిగా పలు సినిమాలు చేసిన శ్రీదేవి... 'పదహారేళ్ళ వయసు'తో కథానాయికగా మారారు. అందులో చంద్ర మోహన్ హీరో. ఆ తర్వాత శ్రీదేవి మళ్ళీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. కథానాయికగా జయప్రద తొలి సినిమా 'సిరిసిరి మువ్వ'లో కూడా ఆయనే హీరో. జయసుధ, విజయనిర్మల, వాణిశ్రీ, మంజుల, చంద్రకళ... ఇలా ఎంత మందికో తొలి హీరో చంద్ర మోహన్. వాళ్ళ ప్రతిభ వల్ల ఆయా హీరోయిన్లు ఉన్నత స్థానానికి చేరుకున్నారు తప్ప... అందులో తన ప్రమేయం ఏమీ లేదని రెండు మూడు సందర్భాల్లో చంద్ర మోహన్ చెప్పారు. అయితే... ఆయన పక్కన నటిస్తే టాప్ హీరోయిన్ పొజిషన్ గ్యారంటీ అనే సెంటిమెంట్ మాత్రం అప్పట్లో బలంగా ఉండేది. చంద్ర మోహన్ సరసన ఎక్కువ సినిమాలు చేసిన హీరోయిన్ ఎవరంటే? సహజ నటి జయసుధ పేరు చెప్పాలి. వాళ్లిద్దరూ 34 చిత్రాల్లో జంటగా నటించారు. లక్ష్మి, వాణిశ్రీ, రాధిక, మాధవి, జయప్రద, విజయ శాంతి... ఈ హీరోయిన్లతో కూడా ఆయన పది, పదిహేను సినిమాలు చేశారు.

చంద్ర మోహన్ సరసన 'పదహారేళ్ళ వయసు' సినిమాతో శ్రీదేవి కథానాయికగా పరిచయం అయినప్పటికీ... అంతకు ముందు బాలనటిగా ఆయనతో సినిమాలు చేశారు. 'యశోదా కృష్ణ' సినిమా చేసేటప్పుడు... చిత్రీకరణ పూర్తి చేసుకుని చెన్నై వెళ్ళేటప్పుడు శ్రీదేవి తన ఒడిలో నిద్రపోయేదని చంద్ర మోహన్ ఒకానొక సమయంలో గుర్తు చేసుకున్నారు. తన సరసన కథానాయికగా చేసినా... ఆ తర్వాత హైట్ పెరగడంతో తనతో మళ్ళీ హీరోగా సినిమా చేయడం కుదరలేదని ఆయన పేర్కొన్నారు. 'మీ పక్కన మళ్లీ ఎప్పుడు కథానాయికగా చేస్తాను?' అని చంద్ర మోహన్ ని శ్రీదేవి అడిగేవారట.

సీనియర్ కథానాయకులు, నటులు చంద్ర మోహన్ మృతితో తెలుగు చలన చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణం పట్ల పట్ల రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురు సినిమా ప్రముఖులు చంద్ర మోహన్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగు ప్రేక్షకుల మనసులో ముద్ర వేసిన నటుడు : చిరంజీవి. నాన్నగారితో కలసి ఎన్నో చిత్రాలలో చక్కని పాత్రలు పోషించారు : బాలకృష్ణ. చంద్రమోహన్ ఆత్మకు శాంతి చేకూరాలి : వెంకటేశ్, పవన్ కళ్యాణ్. పదహారేళ్ళ వయసు నుంచి మా స్నేహం మొదలైంది : కె రాఘవేంద్రరావు. చంద్రమోహన్ అకాల మరణం చాలా బాధాకరం : ఎన్టీఆర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com